## క్లుప్తంగా

### టెన్త్ పరీక్షల నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి

**కమలాపూర్ :** నేటి (సోమవారం) నుంచి పదో తరగతి పరీక్షల నిర్వహణకు మండలవ్యాప్తంగా ఏర్పాట్లు పూర్తయ్యాయి. మండలంలో మొత్తం 519 మంది విద్యార్థులు పదో తరగతి పరీక్షలు రాసేందుకు వీలుగా మండల కేంద్రంలోని బాలుర, బాలికల హైస్కూళ్లతోపాటు ఉప్పల్‌లోని బాలికల, శనిగరంలోని హైస్కూళ్లలో పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు ఎంఈఓ రాంకిషన్‌రాజు తెలిపారు. పరీక్షా కేంద్రాల్లో తాగునీటి, ఇతర వసతులు కల్పించినట్లు చెప్పారు. విద్యార్థులు అరగంట ముందే పరీక్షా కేంద్రాలకు రావాలని సూచించారు. పదో తరగతి పరీక్ష సమయంలో పరీక్షా కేంద్రాలతోపాటు పరిసర ప్రాంతాల్లో 144 సెక్షన్ అమలులో ఉంటుందని వివరించారు. పదో తరగతి పరీక్షలు రాసే గ్రామీణ ప్రాంత విద్యార్థులు ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణించేలా ప్రభుత్వం అవకాశం కల్పించినట్లు తెలిపారు.

**పరీక్ష సెంటర్ల వద్ద 144 సెక్షన్**

**ఆత్మకూరు :** నేటి నుంచి జరగనున్న పదో తరగతి వార్షిక పరీక్షల సందర్భంగా పరీక్ష సెంటర్ల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందని సీఐ కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. పరీక్ష సెంటర్లకు సమీపంలోని జిరాక్స్ సెంటర్లు మూసి ఉంచాలని పేర్కొన్నారు. జనం గుమికూడవద్దని, నిబంధనలు పాటించి సహకరించాలని కోరారు.

### గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడిగా మోహన్



**ఐనవోలు :** మండల కేంద్రానికి చెందిన నకరకంటి మోహన్ గౌడ్‌ను తెలంగాణ గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడిగా నియమించారు. ఈ మేరకు నియామక పత్రం అందజేసినట్లు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బొనగాని యాదగిరి గౌడ్ ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. నియామకానికి సహకరించిన జిల్లా, రాష్ట్ర నాయకులకు మోహన్ కృతజ్ఞతలు తెలిపారు. గౌడ సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని పేర్కొన్నారు.

### మెపా మండల కార్యవర్గం నియామకం



శ్రీనివాస్



సాంబరాజు

**ధర్మసాగర్ :** ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (మెపా) వేలేరు మండల అధ్యక్షుడిగా మండల కేంద్రానికి చెందిన ఇట్టబోయిన శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా ఇట్టబోయిన సాంబరాజులను నియమిస్తూ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కొత్తగట్టు శ్రీనివాస్, పులి దేవేందర్ ఆదివారం నియామక ఉత్తర్వులను మీడియాకు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఇట్టబోయిన శ్రీనివాస్, సాంబరాజు మాట్లాడారు. ముదిరాజ్ కులస్తుల సంక్షేమానికి కృషి చేస్తామన్నారు. ఎన్నికకు సహకరించారంటూ రాష్ట్ర, జిల్లా, మండల నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

### చెట్టుపల్లి శివాజీకి పరామర్శల వెల్లువ



**దామెర :** మండలంలోని ఊరుగొండ గ్రామానికి ఆరె సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు చెట్టుపెల్లి శివాజీని ములుగు ఎమ్మెల్యే సీతక్క, కాంగ్రెస్ పార్టీ పరకాల నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఇనగాల వెంకట్రాంరెడ్డి, వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే దాస్యం వినయ్‌భాస్కర్, హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ హైదరాబాద్‌లోని కిమ్స్ ఆస్పత్రిలో ఆదివారం వేర్వేరుగా కలిసి పరామర్శించారు. శివాజీపై ఇటీవల దాడి జరిగి ఆయన ఆస్పత్రిపాలైన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే పలువురు ఎమ్మెల్యేలు, నాయకులు ఆయన్ను, ఆయన కుటుంబీకులను ఓదార్చారు.

### 'కిషన్‌రావును శిక్షించాలి'

**పరకాల :** ఆరె కుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు చెరిపల్లి శివాజీపై దాడి చేయించిన బీఆర్ఎస్ నాయకుడు లింగంపల్లి కిషన్‌రావును చట్టపరంగా శిక్షించాలని కాంగ్రెస్ పార్టీ పరకాల నియోజకవర్గ ఇన్‌చార్జ్ టి.వెంకట్రామిరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దాడిలో గాయపడి చికిత్స పొందుతున్న శివాజీని హైదరాబాద్‌లోని కిమ్స్ ఆస్పత్రిలో వెంకట్రాంరెడ్డి పరామర్శించారు. అనంతరం పరకాలలో మీడియాకు ప్రకటన విడుదల చేశారు. దాడి చేయించిన వ్యక్తి బీఆర్ఎస్ నాయకుడైనందు వల్లే పోలీసులు చర్యలు తీసుకోవడం లేదని ధ్వజమెత్తారు. ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డికి ఆరె కులస్తుల సంక్షేమం పట్ల ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్నా కిషన్‌రావును అరెస్టు చేయించాలని కోరారు.

# కొండా లక్ష్మణ్ బాపూజీ స్ఫూర్తిప్రదాత

- విగ్రహావిష్కరణలో ఎమ్మెల్యే ధర్మారెడ్డి, వరంగల్ మేయర్ సుధారాణి

**పరకాల :** తెలంగాణ గాంధీ, మాజీ మంత్రి కొండా లక్ష్మణ్ బాపూజీని స్ఫూర్తిప్రదాతగా ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి, వరంగల్ మేయర్ గుండు సుధారాణి అభివర్ణించారు. పట్టణంలోని ఆర్టీసీ డిపో జంక్షన్‌లో ఏర్పాటు చేసిన కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహాన్ని ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి చేతుల మీదుగా ఆదివారం ఆవిష్కరించారు. తొలుత పరకాల పద్మశాలీ సేవా సంఘం, పోపా, కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో అంబేద్కర్ జంక్షన్ నుంచి ఆర్టీసీ డిపో వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. మేయర్ గుండు సుధారాణి, ప్రముఖ వైద్యురాలు డాక్టర్ కె.లలితాదేవి మహిళలతో కలిసి బతుకమ్మలతో ఊరేగింపుగా ఆర్టీసీ డిపో జంక్షన్ వద్దకు చేరుకున్నారు. విగ్రహావిష్కరణ అనంతరం ఉత్సవ కమిటీ చైర్మన్ డాక్టర్ పోతాని రాజేశ్వరప్రసాద్ అధ్యక్షతన నిర్వహించిన సభలో ఎమ్మెల్యే ధర్మారెడ్డి ప్రసంగించారు. చేనేత కార్మికుల కోసం సీఎం కేసీఆర్ చొరవతో వరంగల్‌లో మెగా టెక్స్‌టైల్ పార్క్ ఏర్పాటు చేసుకుంటున్నామని చెప్పారు. మేయర్ సుధారాణి మాట్లాడుతూ ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహాన్ని ఏర్పాటు చేయడం పట్ల అభినందించారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే వన్నాల శ్రీరాములు, జెడ్పీ మాజీ చైర్మన్ సాంబారి సమ్మారావు ప్రసంగించారు. కార్యక్రమంలో స్థానిక మున్సిపల్ చైర్‌పర్సన్ సోదా అనిత రామకృష్ణ, వైస్ చైర్మన్ రేగూరి విజయ్‌పాల్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ బండి సారంగపాణి, ఎంపీపీలు టి.స్వర్ణలత, నరహరి, జెడ్పీటీసీలు సిలువేరు మొగిలి, సుదర్శన్ రెడ్డి, వరంగల్ ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు వేముల నాగరాజు, పద్మశాలీ సేవా సంఘం నాయకులు గుండు ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి



నివాళులు అర్పిస్తున్న బీజేపీ నాయకులు

**జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడు**

ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీని జీవితాన్ని పోరాటాలకు అంకితం చేసిన మహనీయుడిగా మాజీ ఎమ్మెల్యే మొలుగూరి భిక్షపతి, ఆ పార్టీ పరకాల నియోజకవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ పెసరు విజయ్‌చందర్‌రెడ్డి కీర్తించారు. పరకాలలో ఏర్పాటు చేసిన కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి బీజేపీ పట్టణ అధ్యక్షుడు మార్త భిక్షపతి ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. అనంతరం భిక్షపతి, విజయ్‌చందర్‌రెడ్డి మాట్లాడారు. కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్పీ.జయంత్‌లాల్, జిల్లా కార్యదర్శి ఎర్ర రామన్న, కౌన్సిలర్ బెజ్జంకి పూర్ణాచారి, పట్టణ నాయకులు దార్న నారయణదాసు, రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

**బైక్ ర్యాలీ**

**ఆత్మకూరు :** పద్మశాలి కులస్తులు మండల కేంద్రంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహావిష్కరణలో పాల్గొనేందుకు పరకాలకు తరలివెళ్లారు. ఈ సందర్భంగా పద్మశాలీ సంఘం మండల అధ్యక్షుడు వెల్దె వెంకటేశ్వర్లు మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు వడ్డెపెల్లి వేణుగోపాల్, మార్త రంజిత్‌కుమార్, చిమ్మని దేవరాజ్, అలువాల రవి, ప్రసాద్, పాపని రవీందర్, కొంపెల్లి రవిందర్ తదితరులు పాల్గొన్నారు.

# సర్దార్ సర్వాయి పాపన్న వర్ధంతి



ఆత్మకూరు : నివాళులర్పిస్తున్న నాయకులు



ఐనవోలులో..



శాయంపేటలో..

**ఆత్మకూరు :** మండల కేంద్రంలో గౌడ అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (గోపా), గౌడ సంఘం ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న 313వ వర్ధంతి నిర్వహించారు. ఆ సంఘాల నాయకులు పాపన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ ఏరుకొండ రవీందర్‌గౌడ్, గోపా జిల్లా నాయకుడు బొల్లికొండ శ్రీనివాస్‌గౌడ్, మండల అధ్యక్షుడు పొగాకుల సంతోష్, కార్యదర్శి పడాల భాస్కర్, నాయకులు రాజు, సతీష్, రాజేందర్, శ్రీకాంత్, నర్సింహస్వామి, శ్రీనివాస్, రేవంత్, రాజు, కర్ణాకర్ తదితరులు పాల్గొన్నారు.

**ఐనవోలు :** మండలంలోని నందనం గ్రామంలో సర్దార్ సర్వాయి పాపన్న వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా పాపన్న విగ్రహానికి బీఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి బుర్ర రాజశేఖర్ పూలమాల వేసి నివాళులర్పించి మాట్లాడారు. కార్యక్రమంలో గీత పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడు బుర్ర సురేందర్, ఉపాధ్యక్షుడు దొనికెన యాదగిరి, రాష్ట్ర నాయకుడు బుర్ర సుధాకర్, గౌడ సంఘం కార్యదర్శి బుర్ర సదానందం, డైరెక్టర్లు ఆరెల్లి స్వామి, తాళ్లపెల్లి ఆంజనేయులు, ముంజ వెంకన్న, బత్తిని నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

**శాయంపేట :** మండలంలోని పెద్దకోడెపాక గౌడ సంఘం ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి ఆదివారం పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం పెద్దకోడెపాక గౌడ సంఘం అధ్యక్షుడు తడక శ్రీనివాస్ మాట్లాడారు. కార్యక్రమంలో గౌడ కులస్తులు తదితరులు పాల్గొన్నారు.

### నివేదిత సుబ్రమణియన్‌కు సత్కారం



**ఐనవోలు :** బీజేపీ మహిళా మోర్చా కేరళ అధ్యక్షురాలు నివేదిక సుబ్రమణియన్‌ను ఆ పార్టీ తెలంగాణ రాష్ట్ర లీగల్ సెల్ కన్వీనర్ గోపికా రాణి ఆదివారం సత్కరించారు. వరంగల్ జిల్లా వర్ధన్నపేటలో నియోజకవర్గ ప్రవాస్ యోజన కార్యక్రమంలో పాల్గొనడానికి వెళ్తున్న క్రమంలో మార్గమధ్యలో మండలంలోని సింగారం గ్రామానికి చెందిన గోపికారాణి నివాసానికి నివేదిత సుబ్రహ్మణ్యన్ ఆదివారం వచ్చారు. ఈ సందర్భంగా నివేదితకు గోపికారాణి 'సోషల్ లీగల్ డైమెన్షన్స్ ఆఫ్ జువైనల్ డీలింక్వసి' పుస్తకాన్ని నివేదితకు బహుకరించారు. అలాగే తెలంగాణ సాంప్రదాయం ప్రకారం చీరె, సారె పెట్టి సత్కరించారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు కొండేటి శ్రీధర్, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు బండారి కళ్యాణి, జిల్లా ఉపాధ్యక్షురాలు కాసు శిల్ప, కౌన్సిలర్ అనిత పాల్గొన్నారు.

# 'బీఆర్ఎస్ బలోపేతానికి కృషి చేయాలి'



మాట్లాడుతున్న శంకర్‌రెడ్డి

**ఐనవోలు :** మండలంలో బీఆర్ఎస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని శ్రేణులను ఆ పార్టీ మండల అధ్యక్షుడు పోలేపల్లి శంకర్‌రెడ్డి కోరారు. మండలంలోని పున్నేలు, ఒంటిమామిడిపల్లి గ్రామాల్లో ఆదివారం నిర్వహించిన పార్టీ సమన్వయ కమిటీ సమావేశాల్లో ఆయన మాట్లాడారు. ప్రతిపక్ష పార్టీలకు అవకాశం ఇవ్వకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యలను పార్టీ మండల కమిటీ దృష్టికి తీసుకురావాలని చెప్పారు. ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లి సమస్యను వెంటనే పరిష్కరిస్తానని భరోసా కల్పించారు. కార్యక్రమంలో ఎంపీపీ మార్నేని మధుమతి, వైస్ ఎంపీపీ తంపుల మోహన్, మండల నాయకులు బుర్ర రాజశేఖర్, మిద్దెపాక రవీందర్, మజ్జిగ జైపాల్, టి.చందర్‌రావు, ఎం.సమ్మయ్య, ఎం.బాబు, భాస్కర్, సురేశ్, కొంరయ్య, అబ్బాస్ అలీ, రాఘవులు, దేవికరెడ్డి, నరేశ్, అరుణ్ కుమార్, సర్పంచ్ దేవేందర్ గౌడ్, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు సోమేశ్వర్‌రావు, ఎంపీటీసీలు చాట్ల అరుణ, కడుదూరి రాజు, నాయకులు సూరయ్య, సంపత్, కోమలత, రాజారపు రాజు, జన్ను రాజు, మల్లారెడ్డి, సంపత్, రాజబాబు పాల్గొన్నారు.

### సామాజిక కార్యకర్తకు జాతీయ సేవా రత్న అవార్డు



**ధర్మసాగర్ :** మండలంలోని తాటికాయల గ్రామానికి చెందిన సామాజిక కార్యకర్త, జర్నలిస్ట్ బొల్లెపాక రాజేష్ జాతీయ సేవా రత్న అవార్డు అందుకున్నారు. హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఆదివారం నిర్వహించిన బహుజన సాహిత్య అకాడమీ (బీఎస్ఏ) రాష్ట్ర 6వ కాన్ఫరెన్స్‌లో రాజేశ్‌కు జాతీయ అధ్యక్షుడు నల్ల రాధాకృష్ణ అవార్డు అందజేశారు. రాజేష్ వర్కింగ్ జర్నలిస్ట్‌గా పని చేస్తూ పలు సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తుండడం వల్ల ఆయన్ను అవార్డుకు ఎంపిక చేసినట్టు అకాడమీ జాతీయ అధ్యక్షుడు రాధాకృష్ణ తెలిపారు.

# విద్యా, ఆర్థికాభివృద్ధికి ఫౌండేషన్ కృషి



మాట్లాడుతున్న మహ్మద్ అన్వర్

**న్యూశాయంపేట:** నిరుపేదల ఆర్థిక, విద్యాభివృద్ధి కోసం అయాన్ ఫౌండేషన్ తనవంతు కృషి చేస్తోందని చైర్మన్ మహ్మద్ అన్వర్ అన్నారు. నగరంలోని ఖమ్మం రోడ్డులోని స్లమ్ ఏరియాలో నిరుపేద ముస్లింలకు విద్యా, ఆర్థికాభివృద్ధి కోసం చేయాల్సిన కార్యక్రమాలపై ఆదివారం ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. జాతీయ స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత డాక్టర్ రాజ్‌మహ్మద్ మాట్లాడుతూ విద్యతోనే సమాజ అభివృద్ధి సాధ్యమని అన్నారు. మరో అతిథి సయ్యద్ అక్బర్ మాట్లాడుతూ మైనార్టీ పేదలకు ప్రభుత్వం గురుకులాలను ప్రవేశపెట్టిందని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా నిరుపేదలకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో టీఎస్ - మేసా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహ్మద్ తోఫికుర్ రహమాన్, సీఐ కాశీరాం, డాక్టర్ సుష్మిత, మహ్మద్ మదార్ సాబ్, తాహెరా పాల్గొన్నారు.

### క్రీడలతో నాయకత్వ లక్షణాలు

**హసన్‌పర్తి:** క్రీడలతో నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయని నిట్ ఫిజికల్ డైరెక్టర్ ప్రొఫెసర్ రవికుమార్ అన్నారు. కిట్స్ కళాశాల ప్రాంగణంలో రెండు రోజుల పాటు నిర్వహించనున్న కిట్స్ ట్రోఫీ ఆదివారం ముగిసింది. ముఖ్యఅతిథిగా ప్రొఫెసర్ రవికుమార్ మాట్లాడుతూ విద్యతో పాటు క్రీడలకు కూడా ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. క్రీడల్లో గెలుపోటములు సహజమని వివరించారు. కిట్స్ ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ ఎం.శ్రీనివాస్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో కళాశాల ఏఓ డాక్టర్ రమేష్‌రెడ్డి, కేఎంసీ రిటైర్డ్ ఫిజికల్ డైరెక్టర్ ప్రొఫెసర్ జయచందర్, కిట్స్ ట్రోఫీని నిట్ కైవసం చేసుకుంది. కిట్స్ కళాశాల, ఫిజికల్ విభాగాధిపతి డాక్టర్ ప్రభాకరాచారితో పాటు వివిధ కళాశాలలకు చెందిన ఫిజికల్ డైరెక్టర్లు, అధ్యాపకులు పాల్గొన్నారు.

# 'రాష్ట్రాభివృద్ధికి పైసా ఇవ్వని కేంద్రం'

**హసన్‌పర్తి:** రాష్ట్రాభివృద్ధికి తొమ్మిదేళ్ల పాలనలో కేంద్రంలోని బీజేపీ సర్కార్ ఒక్కపైసా కూడా ఇవ్వలేదని వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ ఆరోపించారు. నగరంలోని 55వ డివిజన్ భీమారంలోని డీవీఆర్ గార్డెన్‌లో ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారంలోకి వస్తే ఏటా కోటి ఉద్యోగాలు భర్తీ చేస్తానని ప్రకటించిన బీజేపీ.. ఇచ్చిన హామీని అమలు చేయలేదని అన్నారు. రాజకీయ ప్రయోజనాల కోసం మత విద్వేశాలు రెచ్చగొడుతూ యువతను పక్కదారి పట్టిస్తోందని పేర్కొన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడుకోల్సింది పోయి వాటిని అమ్ముకుంటోందని దుయ్యబట్టారు. బీఆర్ఎస్ సర్కార్ తొమ్మిదేళ్ల కాలంలో చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను కార్యకర్తలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు జక్కుల రజిత, దివ్యారాణి, సునీల్‌కుమార్, మాజీ కార్పొరేటర్ జక్కుల వెంకటేశ్వర్లు, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు అటికం రవీందర్, రైతు బంధు సమితి జిల్లా కోఆర్డినేటర్ లలితాయాదవ్, కుడా మాజీ చైర్మన్ యాదవరెడ్డి, రైతు బంధు సమితి జిల్లా కార్యవర్గ సభ్యుడు విక్టర్‌బాబు, దేవస్థాన కమిటీ చైర్మన్ లక్ష్మణ్, బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు రాయకంటి సురేష్, తదితరులు పాల్గొన్నారు.

### 'డివిజన్ అభివృద్ధికి శాయశక్తులా కృషి చేస్తా'

**హన్మకొండ:** 60వ డివిజన్ అభివృద్ధికి కృషి చేస్తున్నానని కార్పొరేటర్ దాస్యం అభినవ్ భాస్కర్ అన్నారు. హనుమకొండ టీచర్స్‌కాలనీ ఫేజ్ -2 లో రూ.10 లక్షల వ్యయంతో నిర్మించిన సీసీ రోడ్డును ఆదివారం ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ డివిజన్‌లో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు మట్టపల్లి రాంరాజ్, కాలనీ అధ్యక్షుడు వెంకట్రాజ్యం, ప్రధాన కార్యదర్శి మల్లారెడ్డి, కార్యవర్గ సభ్యులు నరేందర్, శ్రీనివాస్‌రెడ్డి, శ్రీనాథ్, ఈశ్వర్, రాజిరెడ్డి, దయమంతి, నాయకులు యాదగిరి, నవీన్, అక్మల్, విపుల్ తదితరులు పాల్గొన్నారు.

### మహిళా ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి

**హన్మకొండ:** మల్టీపర్పస్ హెల్త్ అసిస్టెంట్స్ మహిళా ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని తెలంగాణ వైద్య ఆరోగ్య సంఘాల ఐక్య వేదిక రాష్ట్ర కోర్ కమిటీ సభ్యులు బత్తిని సుదర్శన్ గౌడ్, నెహ్రూ చంద్‌నాయక్ డిమాండ్ చేశారు. హనుమకొండ బాలసముద్రంలోని ఏకశిల పార్కులో తెలంగాణ వైద్య ఆరోగ్య సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఉమ్మడి వరంగల్ జిల్లా 2వ మల్టీపర్పస్ హెల్త్ అసిస్టెంట్స్ మహిళా ఉద్యోగినుల సమావేశం ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంట్రాక్టు ఉద్యోగులను వెంటనే క్రమబద్ధీకరించాలని, ఎన్‌హెచ్ఎం ఉద్యోగులకు సర్వీస్ వెయిటేజ్ ఇచ్చి డాక్టర్ల మాదిరిగా రెగ్యులర్ చేయాలని, సమాన పనికి సమాన వేతనాలు చెల్లించాలని కోరారు. త్వరలోనే ఉద్యోగుల సమస్యలను వైద్య ఆరోగ్యశాఖ మంత్రి హరీశ్‌రావు దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని చెప్పారు. సమావేశంలో ఐక్యవేదిక రాష్ట్ర కోర్ కమిటీ నాయకులు రామా రాజేష్ ఖన్నా, ఏఎన్ఎం అసోసియేషన్ నాయకురాలు సుమతి, తదితరులు పాల్గొన్నారు.

# పోరాటాలతోనే సమస్యల పరిష్కారం

- సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు తక్కళ్లపల్లి శ్రీనివాసరావు



ధర్మసాగర్ : మాట్లాడుతున్న శ్రీనివాసరావు

**ధర్మసాగర్ (వేలేరు) :** ఐక్యపోరాటాలతోనే రాష్ట్ర విభజన హామీలను సాధించుకోగలమని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు స్పష్టం చేశారు. రాష్ట్ర విభజన హామీలు నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ ఆ పార్టీ చేపట్టిన ప్రజాపోరు యాత్ర వేలేరు మండల కేంద్రానికి ఆదివారం చేరుకోగా శ్రీనివాస్‌రావు మాట్లాడారు. కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందని ఆందోళన వ్యక్తం చేశారు. తెలంగాణ విభజన హామీలు నెరవేర్చకుండా కేంద్రం ద్రోహం చేస్తోందని చెప్పారు. పేదలకు పట్టాలు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశాడు. ఆ పార్టీ మహబూబాబాద్ కార్యవర్గ సభ్యుడు విజయ్‌సారథిరెడ్డి మాట్లాడుతూ విభజన హామీల అమలు కోసం చేపట్టిన పోరాటానికి రాష్ట్ర ప్రభుత్వం కలిసి రావాలని కోరారు. హామీల అమలు కోసం విపక్షాల అవసరమైతే సీఎం కేసీఆర్, మంత్రులు పార్లమెంటు ఎదుట ధర్నా చేయాలని సూచించారు. ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య సీపీఐ కార్యకర్తలను డబుల్ బెడ్‌రూం ఇండ్లు, దళితబంధు పథకం ఇప్పిస్తానని నమ్మించి దళితులను బీఆర్ఎస్‌లో చేరుకుని తదనంతరం రూ.2 లక్షలు చొప్పున వసూలు చేయడం సరికాదన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు కలవేణి శంకర్, కార్యవర్గ సభ్యురాలు నేదునూరి జ్యోతి, జిల్లా కార్యదర్శి కర్రె భిక్షపతి, కొరిమి రాజ్‌కుమార్, పంజాల రమేష్, మంద సదాలక్ష్మి, అశోక్ స్టాలిన్, అనిల్ కుమార్, బాషుమియా, తోట భిక్షపతి, మద్దెల ఎల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

**ఎల్కతుర్తి :** సీపీఐ ప్రజాపోరు యాత్ర భీమదేవరపల్లి మండలంలోని కొత్తకొండకు చేరుకోగా ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు తక్కళ్లపల్లి శ్రీనివాస్‌రావు మాట్లాడారు. కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు విజయ్‌సారథి, సీపీఐ జిల్లా కార్యదర్శి కర్రె భిక్షపతి, కొరిమి రాజ్‌కుమార్, పంజాల రమేష్, జ్యోతి సదాలక్ష్మి, బాషుమియా, అశోక్ స్టాలిన్, రామచంద్రారెడ్డి, వెంకటేశ్, సూర్యం, రమేష్, యాదగిరి, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# చలివేంద్రాల ఏర్పాటు అభినందనీయం



చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న రామ శ్రీనివాస్, ఎస్సై వీరభద్రరావు

**శాయంపేట :** వేసవి నేపథ్యంలో బాటసారులు, ప్రజల దాహార్తిని తీర్చేలా చలివేంద్రాలు ఏర్పాటు చేయడం అభినందనీయమని వరల్డ్ పద్మశాలీ క్లబ్ అధ్యక్షుడు రామ శ్రీనివాస్, ఎస్సై వీరభద్రరావు అన్నారు. మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్‌లో ఎంపీటీసీ బాసాని చంద్రప్రకాశ్ అతడి తల్లిదండ్రులు కైలాసం-కనక మహాలక్ష్మి, భార్య రమాదేవి స్మారకంగా ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఎస్సై వీరభద్రరావుతో కలిసి రామ శ్రీనివాస్ ఆదివారం ప్రారంభించి మాట్లాడారు. ఎండ తీవ్రత పెరుగుతున్న తరుణంలో స్వచ్ఛంద సంస్థలు, సామాజిక సేవకులు చలివేంద్రాల ఏర్పాటుకు ముందుకు రావాలని ఆకాంక్షించారు. ఎంపీటీసీ చంద్రప్రకాశ్ చలివేంద్రం ఏర్పాటు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ కందగట్ల రవి, పద్మశాలీ సంఘం నాయకులు శరత్‌బాబు, కూరపాటి సుదర్శన్, బిట్ల రవి, చందా మల్లయ్య, పొట్టబత్తిని అశోక్, చేనేత సొసైటీ చైర్మన్ మామిడి శంకర్‌లింగం తదితరులు పాల్గొన్నారు.

# భగవద్గీత, త్రైత సిద్ధాంత గ్రంథాల పంపిణీ



గ్రంథాలతో కమిటీ సభ్యులు

**కమలాపూర్ :** త్రైత సిద్ధాంత ప్రబోధ సేవా సమితి, ఇందూ జ్ఞాన వేదిక హుజూరాబాద్ కమిటీ ఆధ్వర్యంలో మండలంలోని కన్నూరులో భగవద్గీత, త్రైత సిద్ధాంత గ్రంథాలను ఆదివారం పంపిణీ చేశారు. తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్ అవార్డు గ్రహీత, ఇందూ జ్ఞాన ధర్మ ప్రచారం, త్రైత సిద్ధాంత ఆదికర్త ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు రచించిన భగవద్గీత, వంద ఆధ్యాత్మిక గ్రంథాల పరిచయ కార్యక్రమంలో భాగంగా గ్రామంలో ఇంటింటికీ తిరిగి భగవద్గీత, త్రైత సిద్ధాంత గ్రంథాలు పంపిణీ చేసినట్లు త్రైత సిద్ధాంత ప్రబోధ సేవా సమితి, ఇందూ జ్ఞాన వేదిక హుజూరాబాద్ కమిటీ అధ్యక్షుడు రవీందర్‌రెడ్డి తెలిపారు. మానవ జీవిత కాలంలో గీత జ్ఞానం తెలుసుకోవడం తప్పనిసరని, సరళమైన భాషలో ఉన్న త్రైత సిద్ధాంత గ్రంథాలను అన్ని గ్రామాల్లో ఆధ్యాత్మిక ప్రియులకు, సామాన్యులకు అందుబాటులోకి తెచ్చే ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు రాంబాబు, శ్రీదేవి, వంశీ, తిరుపతి, కుమార్, సతీష్, గోపీ, రామస్వామి, అద్వితీయ పాల్గొన్నారు.

# యేసుక్రీస్తు నామంలోనే జయం



**ధర్మసాగర్ :** లోక రక్షకుడు యేసుక్రీస్తు నామంలోనే జయం ఉందని క్రీస్తుజ్యోతి మినిస్ట్రీస్ ఫౌండర్ రెవరెండ్ డాక్టర్ సంగాల పాల్సన్ రాజ్ తెలిపారు. మండలంలోని కరుణాపురంలో సొసైటీ ఆఫ్ క్రైస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన మట్టల ఆదివారం సందర్భంగా పాల్సన్ రాజ్ ప్రసంగించారు. క్రీస్తు జననం, మరణం ప్రపంచ మానవాళి కోసమేనని తెలిపారు. యేసు క్రీస్తు జెరూసెలంలో ప్రవేశించిన నేటి రోజు నుంచి పవిత్ర వారంగా ప్రపంచవ్యాప్తంగా జరుపుకుంటున్నట్టు తెలిపారు. మినిస్ట్రీ కార్యదర్శి రెవరెండ్ డాక్టర్ జయప్రకాష్ గోపు మాట్లాడుతూ యేసు క్రీస్తు శిలువ త్యాగం జ్ఞాపకం చేసుకోవాలని కోరారు. యేసు మార్గంలో కొనసాగితే శాంతి, సమాధానం, ప్రేమ కలిగిన సమాజం ఆవిర్భవిస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా కరుణాపురం పురవీధుల మీదుగా కజ్జూర మట్టలు పట్టుకొని ప్రదర్శన కొనసాగించారు. కార్యక్రమంలో నాయకులు సంగాల యిర్మియా, బ్రదర్స్ రవిపాల్, ప్రభాకర్, అంద్రేయ, సామ్యేల్, హనోకు, సిస్టర్స్ ప్రిస్కిల్ల, తబిత, రాహేల్, యోహన్న పాల్, కారుణ్య పాల్గొన్నారు.

# సీసీ రోడ్డు పనులు ప్రారంభం



సీసీ రోడ్డు పనులను ప్రారంభిస్తున్న సర్పంచ్ రవి

**శాయంపేట :** మండల కేంద్రంలోని పాత పోలీస్‌స్టేషన్ నుంచి ప్రభుత్వ బాలికల పాఠశాల వరకు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎన్ఆర్ఈజీఎస్) నిధుల నుంచి కేటాయించిన రూ.10 లక్షల వ్యయంతో సీసీ రోడ్డు నిర్మాణ పనులను సర్పంచ్ కందగట్ల రవి ఆదివారం ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడారు. ప్రజల కోరిక మేరకు రోడ్డు నిర్మాణానికి భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, వరంగల్ జెడ్పీ చైర్‌పర్సన్ గండ్ర జ్యోతి నిధులు మంజూరు చేయించారని తెలిపారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు వలపదాసు శ్వేత రాము, మంత్రి స్రవంతి రాజు, నాయకులు మామిడి ప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

# విశ్వకర్మలకు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

**వరంగల్ చౌరస్తా:** విశ్వకర్మలకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని ద్రావిడ సేవా సమితి వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు, హైకోర్టు న్యాయవాది పూసల శ్రీకాంత్ డిమాండ్ చేశారు. వరంగల్ నగరంలోని గిర్మాజీపేట పద్మశాలిభవన్‌లో విశ్వకర్మల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో విశ్వకర్మల పాత్ర చాలా కీలకమైందని గుర్తుచేశారు. ప్రొఫెసర్ జయశంకర్.. సిద్ధాంత వ్యూహాలతో తెలంగాణ సాధించుకున్నట్లు వివరించారు. కుల సంఘాలు చైతన్యం కావటానికి విశ్వకర్మ వర్గానికి చెందిన మారోజు వీరన్నే కారణం అన్నారు. వరంగల్‌లో నిర్మాణంలో ఉన్న ఆస్పత్రికి జయశంకర్ సార్ పేరు పెట్టాలని సూచించారు. ట్యాంక్‌బండ్‌పై శ్రీకాంతాచారి విగ్రహాన్ని నిర్మించాలని, మారోజు వీరన్నకు స్మృతి వనం ఏర్పాటు చేయాలని కోరారు.